క్లుప్తంగా

అమ్మవారి సేవలో జిల్లా జడ్జి



ఆలయం వద్ద జిల్లా జడ్జి అరుణ సారిక

చౌడేపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయ కొండ గంగమ్మను జిల్లా జడ్జి అరుణసారిక ఆది వారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ ఏకాం బరం ఆలయ మర్యాదలతో జడ్జికి స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనం తరం తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. వేదపండితులు ఆశీర్వచనం పలికారు.

అన్నదాత సుఖీభవకు దరఖాస్తు చేసుకోండి

పులిచెర్ల(కల్లూరు): అన్నదాత సుఖీభవకు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోనివారు, చేసు కున్నవారు వ్యవసాయ సేవా కేంద్రంలో సం బంధిత అధికారులను సంప్రదించాలని మం డల వ్యవసాయశాఖాధికారి హరిప్రసాద్ తెలి పారు. ఇప్పటి వరకు మండలంలో 10,759 మంది రైతుల ఖాతాలు తెరవగా అందులో 9,236 మందిరైతుల ఖాతాలు ఆమోదం పొం దాయని, 342 తిరస్కరణకు గురైనట్టు చెప్పారు. 1,181 ఖాతాలను పరిశీలన నిమిత్తం తహసీల్దారుకు పంపినట్టు తెలిపారు. ఈ పథకానికి భూములపై హక్కు కలిగిన రైతులు మాత్రమే అర్హులన్నారు.

920 క్వింటాళ్ల విత్తనాలు మంజూరు

సదుం: మండలానికి 920 క్వింటాళ్ల రాయితీ వేరుశనగ విత్తనాలు మంజూరయ్యాయని వ్యవసాయాధికారిణి మాధవి ఆదివారం తెలిపారు. ఖరీఫ్‌లో వేరుశనగ సాగుకు 1400 క్వింటాళ్లు అవసరమని ప్రతిపాదనలు పంపా మన్నారు. మంజూరైన విత్తనాలు త్వరలోనే రైతు సేవా కేంద్రాలకు చేరుతాయని, నాణ్య తాలోపం తలెత్తకుండా వాటికి విత్తన మొలక శాతాన్ని సిబ్బంది పరీక్షించనున్నట్టు తెలియ జేశారు. ప్రభుత్వం నిర్ణయించిన అనంతరం రైతులకు వీటిని పంపిణీ చేస్తామన్నారు. ఇక, తొలకరి వర్షాలు ప్రారంభం కావడంతో రైతులు పొలాలను దుక్కి చేసి..సాగుకు సిద్ధం చేస్తున్నారు. విత్తనాల కోసం ఎదురు చూస్తు న్నారు.


ఉచిత ఆయుర్వేద శిబిరానికి స్పందన



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చౌడేపల్లె: స్థానిక సచివాలయంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని డాక్టర్లు నిఖిల, సుజాత తెలిపారు. పెద్దకొం డామరి వద్ద ఉన్న సత్సంగ్ ఫౌండేషన్ సహ కారంతో ది సేక్రెడ్ గ్రోవ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన శిబిరానికి 125 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచి తంగా ఇచ్చినట్టు చెప్పారు. ప్రజలు ఆరో గ్యసూత్రాలను పాటించాలని కోరారు. వ్యాయామం, యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

రేసుకుక్కలా... చిరుతలా?



వ్యవసాయ పొలాల్లో ఉన్న పాదముద్రలు

గుడిపాల: మండలంలోని చిరుత సంచరిస్తోం దా లేక రేసుకుక్కలా అన్న భయం బొమ్మస ముద్రం, గట్రాళ్లమిట్ట గ్రామస్తులను కుది పేస్తోంది. జంతువుల అడుగుజాడలను కని పెట్టి అటవీశాఖ అధికారులకు పంపినా వారు ఏ మాత్రం పట్టించుకోలేదు. మరికొంత మం ది రైతన్నలు వాటి అడుగుజాడల్ని కనిపెట్టి కొంతమంది యూట్యూబ్‌లో చెక్‌చేసి చిరు తపులి సంచరిస్తోందంటూ వారికి సమాచారం అందించారు. మూడు రోజుల క్రితం గట్రా ళ్లమిట్టకు చెందిన వ్యక్తి బొమ్మనాయనిచెరువు సమీపంలోని కోతికొండ వద్ద మేకలు మేపు తుండగా మూడు మేకలను గొంతు కొరికి చం పేశాయి. ఇందులో ఓ మేకను తీసుకెళ్లినట్టు వారు తెలిపారు. ఈ క్రమంలో పొలాల వద్దకు పాడి పశువులను తీసుకువెళ్లడానికి కూడా రైతులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించాలని రైతులు కోరుతు న్నారు.

హాస్టళ్ల పనుల పరిశీలన



పలమనేరు మండలంలో హాస్టల్‌లో పనులను పరిశీలిస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ హైమవతి

సాక్షి ఎఫెక్ట్..

- డీడీ ఆదేశాలతో హాస్టళ్లలో తనిఖీలు

పలమనేరు: పలమనేరు, కుప్పం నియోజకవ ర్గాలోని ఎస్సీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలకు సంబంధించి అవసరమైన మైనర్ రిపేర్ల కోసం ప్రభుత్వం రూ.1.83కోట్లను మంజూరు చేసింది. ఈ పనులను ఆయా మండలాల్లోని కూటమి నేతలు దక్కించుకుని కాంట్రాక్టర్ల అవతారం ఎత్త డం, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని విమర్శలు వస్తున్న నేపథ్యంలో శనివారం సాక్షి దినపత్రికలో 'లేదు వాసి.. అంతా నాసి' శీర్షి కతో ప్రచురించిన కథనంపై సాంఘిక సంక్షేమ శాఖ డీడీ స్పందించారు. డీడీ ఆదేశాలతో పలమనేరు, కుప్పం ఏఎస్‌డబ్ల్యూఓలు ఆదివారం హాస్టళ్లలో చేస్తున్న పనులను పరిశీలించారు.

పనులు పటిష్టంగా

హాస్టళ్లలో మైనర్ రిపేర్లైన బాత్‌రూమ్‌లు, టాయ్‌లెట్లు, నీటి సౌకర్యం, ఫ్యాన్లు, కిటికీలకు మెష్‌లు, ప్రహరీ గోడలు, లీకేజీ రూఫ్స్, సున్నం కొట్టడం..ఇత్యాది పనుల కోసం పలమనేరు పరి ధిలోని 4 హాస్టళ్లు, కుప్పం పరిధిలోని 8 హాస్టళ్ల కలిపి మొత్తం రూ.1.83కోట్లను గత నెలలో ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులను జూన్ 14లోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. వీటిపై పర్యవే క్షణ పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులకు అప్పగిం చారు.ముఖ్యంగా బైరెడ్డిపల్లె ఎస్సీ హాస్టల్‌కు రూ.33.5లక్షలు, వీ.కోటకు రూ.23 లక్షలు, పట్టణంలోని బాలికల హాస్టల్‌కు రూ.32.5లక్షలు, స్థానిక ఎస్సీ హాస్టల్–2కి రూ.21లక్షలు, ఎస్సీ2 హాస్టల్‌కు రూ.33లక్షలు మం జూరైంది. ఈ హాస్టళ్లలో చేస్తున్న పనులు నాణ్యంగా లేవనే విమర్శలు రావడంతో పలమనేరు, కుప్పం ఏఎస్‌డబ్ల్యూఓలు హైమవతి, మీనాక్షి పనులను పరిశీలించారు. పనులు నాణ్యతా ప్రమాణాలు ఉం డేలా చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

హైవే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం..

ప్రజలకు శాపం

- వర్షం పడితే నాగమంగళం వద్ద చిన్నపాటి చెరువే!
- విధి లేక రాంగ్‌రూట్‌లో వెళ్తున్న వాహనాలు
- ప్రమాదాలు సంభవిస్తే బాధ్యత ఎవరిది?



నాగమంగళం వద్ద హైవేలో రాకపోకలు లేకుండా అడ్డుగా వేసిన కంచె

పలమనేరు: నేషనల్ హైవే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది. చేసిన తప్పును సరిచేసుకోలేక నిల్వ ఉన్న వరదనీటిని మోటార్లతో తోడివేతకు పూనుకుంటున్నారు. దీంతో బెంగ ళూరు, క్రిష్ణగిరి వైపు వెళ్లే వాహనాలు రాంగ్‌రూ ట్‌లో నాగమంగళం మీదుగా క్యాటిల్‌ఫామ్‌కు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా రాంగ్‌రూట్‌లో వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఏం జరిగిందంటే..?

పట్టణంలోని మెయిన్ రోడ్డు నుంచి నాగమంగళం వద్ద వరదనీరు వెళ్లే అవకాశం లేకుండా అప్పట్లో కాంట్రాక్టర్లు రోడ్డు పనుల్లో నిర్లక్ష్యం వహించారు.. దీంతో వర్షాలు పడినప్పుడు వరదనీరు చేరి రోడ్డు చిన్నపాటి చెరువులా మారిపోతోంది. ఇప్పుడు తాత్కాలిక చర్యలు తీసుకున్నా శాశ్వత పరిష్కారం లేకుండా పోయిందని వాహనచోదకులు మండి పడుతున్నారు.

ప్రమాదాలకు కారణంగా మారిన వైనం

బెంగళూరు, కుప్పం వైపు వెళ్లే వాహనాలు నాలు గైదు రోజులుగా నాగమంగళం నుంచి రాంగ్ రూట్‌లో క్యాటిల్‌ఫామ్ వరకూ వెళ్తున్నాయి. దీంతో తరచూ ఈ మార్గం ప్రమాదాలకు తావిచ్చేలా మారింది. ఈ దురవస్థలపై హైవే ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తు న్నాయి. ఘోర ప్రమాదాలు జరిగితే గానీ కళ్లు తెర వరా? అనే మాట ప్రజల నుంచి వినిపిస్తోంది.



పట్టణ సమీపంలోని బైపాస్ వద్ద హైవేలో చేరిన వర్షపు నీరు

కార్యకర్తలకు అండగా ఉంటా



సమావేశంలో మాట్లాడుతున్నఎమ్మెల్సీ భరత్

- ఎమ్మెల్సీ భరత్

కుప్పం: నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అం డగా ఉంటానని కుప్పం వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త, ఎమ్మెల్సీ భరత్ అన్నారు.ఆదివారం తన క్యాం పు కార్యాలయంలో గుడుపల్లె మండల నూతన కమిటీతో సమావేశమై ఆయన మాట్లాడారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మోసం చేసి వెళ్లిపోయారని, నిజమైన కార్యకర్తలు పార్టీకి మూలస్తంభాలని, అలాంటి వారికి అండగా ఉంటూ, ఏ కష్టమొచ్చినా ఆదుకుం టామని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నామని ఎవరూ భయపడాల్సి పనిలేదని, కూటమి అధి కారంలోకి వచ్చిన ఏడాదిలోపే హామీలను నెరవే ర్చక, ప్రజాకంటక పాలనతో తీవ్ర వ్యతిరేకత మూటకట్టుకుందన్నారు. అధికార పార్టీ నాయకులు లబ్ధి పొందడంతో ప్రజలకు పథకాల ఫలాలు అం దడం లేదని, పైగా కోతలు పెట్టే పనిలో నిమగ్న మైందని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాం లో ఇంటి ముంగిటకే పథకాల ఫలాలు అందజేస్తే, కూటమి పాలనలో కార్యాలయాల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్న వారెందరినో చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష, ప్రతి పక్షాల అణచివేత చర్యలు, ప్రజా వ్యతిరేకతను పాలనను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఎండగట్టి, పార్టీకి పూర్వ వైభవం తెచ్చే దిశగా సమష్టి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాల నిలబడి పోరాటం చేసే దిశగా సాగాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఆయన అభినందించారు. కార్య క్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నోటీస్ బోర్డు

నేడు ఉచిత వైద్య శిబిరం

- **చౌడేపల్లె:** స్థానిక చౌడేశ్వరమ్మ గంగమ్మ గుడి సర్కిల్‌లో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వ హించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. తిరుపతి రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య నిపుణులు రోగులను పరీక్షిస్తార ని, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

29 నుంచి మహా కుంభాభిషేకం

- **వి.కోట:** స్థానిక శ్రీ వాసవీ కన్యకా పర మేశ్వరి దేవి ఆలయంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు 12వ సంవత్సర మహా కుంభా భిషేకం ఘనంగా నిర్వహించనున్నట్లు మండల ఆర్య వైశ్య ఆలయ సంఘం అధ్యక్షుడు ధవనం భక్త ఆదివారం తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. శనివారం సాయంత్రం అమ్మ వారిని ఊరేగిస్తామన్నారు. ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

తెలుగు భాష గొప్పతనాన్ని మర్చిపోకూడదు



శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్ రాజశేఖర్

ఐరాల: విద్యార్థులు తెలుగుభాష గొప్పతనాన్ని మర్చిపోకూడదని స్థానిక గ్రంథాలయాధికారి సుజాత సూచించారు. గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థు లకు తెలుగు గుణింతాలు, పద్యాలు నేర్పించడం, పుస్తక పఠనం, డ్రాయింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మాతృ భాష తెలుగును మర్చిపోకూడదన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. పుస్తక పఠనం అలవాటు చేసుకుని మేధా శక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. అంతేగా కుండా వార్తా పత్రికలు, మ్యాగ్‌జైన్‌లు చదువుకొని రోజువారీ విషయాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలకు 93 మంది ఎంపిక

చిత్తూరు రూరల్(కాణిపాకం): చిత్తూరు నగరం రాముల గుడివీధిలోని జైన్ కార్యాలయంలో ఆది వారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తిరుపతి ఎస్వి అరవింద్ ఆస్పత్రి వైద్యులతో కంటి పరీక్షలు చేశారు. ఈ శిబిరానికి 161 మంది వచ్చారు. వీరికి పరీక్షలు చేయగా ఆపరేషన్‌కు 95 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్, వసతులు కల్పిస్తామని నిర్వాహకులు సుభాష్ జైన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రేమ్‌చంద్, సాగర్, ప్రవీణ్, లలిత్, కమలేష్, అమిత్ తదిత రులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



34 ఏళ్ల తరువాత కలిసిన పూర్వ విద్యార్థులు

34ఏళ్ల తరువాత కలిసిన వైనం

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాలలో 1991–92లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆది వారం కలిశారు. దాదాపు మూడున్నర దశాబ్దాల అనంతరం వీరంతా కలవడంతో ఆనందానుభూ తుల డోలికల్లో ఓలలాడారు. కిషోర్‌సింగ్, సుధాకర్ రాజు, సునీత, మురళి, చంద్రశేఖర్, విశ్వనాథరెడ్డి దీనికి పూనుకుని రెండు నెలల పాటు శ్రమించి ఎక్క డెక్కడో స్థిరపడిన తమ బ్యాచ్ మిత్రుల వివరాలు సేకరించారు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణలో ఉద్యోగరీత్యా పనిచేస్తున్న మిత్రుల సమాచారం తెలుసుకుని వ్యక్తిగతంగా కలిసి సంభ్ర మాశ్చర్యాలకు గురిచేశారు. ఇలా..ఒకరి నుంచి మరొకరి సమాచారంతో మొత్తంగా 94 మంది పూర్వ విద్యార్థుల్లో 85 మంది వివరాలు సేకరిం చారు. తమ సహచరుల్లో కోమల, హరిప్రసాద్ మృ తిచెందినట్లు తెలుసుకున్నారు. సీన్ కట్ చేస్తే– తక్కిన వారందరి కలయికకు ఆదివారం మాజీ సర్పంచ్ శరత్‌కుమార్ మామిడి తోట వేదికమైంది. ఒకరినొకరు పలకరించుకుంటూ బాల్యస్మృతుల వనంలో విహరించారు. మామిడి కాయలు తెం పుకు తింటూ, తోటంతా కలియదిరుగుతూ సందడి చేశారు. తమ గురుదేవులు యర్రం రెడ్డి, గెవిరెడ్డి, చంద్రయ్య, రాజయ్య,శీనప్పల ఆత్మశాంతికి మౌనం పాటించారు.

తమ ఉన్నతికి బాటలు వేసిన స్కూలు అభివృద్ధికి, పేద విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటునిస్తామని చెప్పారు.

ముత్యాలమ్మ పుష్పపల్లకి





రొంపిచెర్ల: ముత్యాలమ్మ జాతరలో భాగంగా ఆది వారం రాత్రి రొంపిచెర్ల పుర వీధులలో ముత్యా లమ్మ పుష్పపల్లకి బ్యాండు మేళాలతో అట్టహాసం గా ఊరేగింపు నిర్వహించారు.. తెల్లవారుజామున 4 గంటలకు అమ్మవారిని 101 బిందెల పసుపు నీటితో అభిషేకించారు. అనంతరం అర్చకులు గుణశేఖర్ ప్రత్యేకంగా అలంకరణ చేసి పూజలు చేశారు. మహిళలు తమ ఇళ్ల నుంచి గంపలలో సారె తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు. అభిషేకాలు చేసి, టెంకాయలు కొట్టి, మొక్కులు చెల్లించారు. సాయంత్రం 6 గంటల నుంచి బ్యాం డు మేళాలతో పురవీధులలో పుష్ప పల్లకిలో ముత్యాలమ్మ అమ్మవారిని ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఆల యంలో అన్నదానం చేశారు. ప్రసాదాలు పంపిణీ చేశారు.



మహిళలు గంపలలో సారె తీసుకుని వచ్చి పూజలు చేస్తున్న మహిళలు

రమణీయం.. సీతారాముల కల్యాణోత్సవం





మంగళ సూత్రాన్ని చూపుతున్న అర్చకులు, సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తాదులు

బంగారుపాళెం: మండలంలోని కుమ్మరపల్లెలో శని వారం రాత్రి సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీకోదండరామచంద్ర ఆలయం వార్షికోత్సవంలో భాగంగా ఉదయం సీతారామ సమేత లక్ష్మణ, ఆంజనేయస్వామి వారి మూల విగ్రహాలకు ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు చేపట్టారు. రాత్రి సీతారాముల ఉత్సవ మూర్తులను వధూవరులుగా అలంకరించి పెళ్లిపీట లపై కొలువుదీర్చారు. అర్చకుల వేద మంత్రోచ్చార ణల మధ్య శాస్త్రోక్తంగా సీతారాముల పరిణయాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పుష్పపల్ల కిపై స్వామి, అమ్మవారిని కొలువుదీర్చారు. మేళతా ళాలు, మంగళవాయిద్యాలు, మహిళల కోలాట ప్రదర్శన నడుమ గ్రామోత్సవాన్ని చేపట్టారు. భక్తులు సీతారామస్వామికి కొబ్బరికాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దుర్యోధన వధ

చిత్తూరు రూరల్ (కాణిపాకం): మహాభారత యజ్ఞంను పుర స్కరించుకుని చిత్తూరు నగరంలోని బండపల్లిలో సోమవారం దుర్యోధన వధ ఘట్టం అట్టహాసంగా నిర్వహిం చారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత నాట్య మండలి కళాకారులు దుర్యోధన వధ ఘట్టాన్ని ప్రదర్శించారు. ధర్మరాజుల ఆలయం ఆవరణలో బంకమట్టితో దుర్యోధనుడి బొమ్మను రూపొందించి పూజలు జరిపారు. దుర్యోధనుడిని భీమసేనుడు మడుగు నుంచి బయటకు రప్పించే సన్నివేశం ఆకట్టుకుంది. దుర్యో ధనుడు, భీమసేనుల మధ్య యుద్ధసన్నివేశాలు, పద్యాలు అలరించాయి. భీమసేనుడు దుర్యోధనుడిని తొడపై గదతో కొట్టి వధించి రక్తాన్ని ద్రౌపదిదేవి కురులకు పూసే సన్నివే శాల్లో పాత్రధారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. తర్వాత దుర్యోధనుడి మట్టి కోసం గ్రామస్తులు ఎగబడ్డారు. సాయం త్రం అగ్గి తొక్కే కార్యక్రమాన్ని చేపట్టి మహాభారత పర్వాన్ని ముగించారు.



దుర్యోధన మట్టి కోసం ఎగబడుతున్న గ్రామస్తులు